## పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

– సి పి ఐ (ఎం ఎల్ న్యూ డెమోక్రసీ) జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య డిమాండ్




**విజ్ఞాన దినపత్రిక** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, సిఎన్జి ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య డిమాండ్ చేస్తూ బుదవారం గూడూరు లో నీ రిటైర్డ్ అధికారుల భవనం లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, సిఎన్జి ధరలను తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మోదీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తుందని, ప్రజలపై పెనుభారాలు మోపుతున్నదని విమర్శించారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతున్నదని దుయ్యబట్టారు. వంట గ్యాస్ పై 60 రూపాయలు, కమర్షియల్ గ్యాస్ పై 993 రూపాయలు, పెట్రోల్, డీజిల్ పై మూడు రూపాయలు చొప్పున, సిఎన్జి గ్యాస్ పై రూపాయి చొప్పున ధరలు పెంచి, వేల కోట్ల రూపాయల బారాలను మోపి సామాన్య ప్రజల నడ్డి విరిచిందని ఎద్దేవా చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ఈ ధరలను పెంచి తమ వర్గ నైజాన్ని చాటుకుందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, సిఎన్జి గ్యాస్ ధరలు పెరగడంతో రవాణా రంగంపై భారం పడటం, నిత్యావసర వస్తువుల ధరలతో పాటు, అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. సామాన్య ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. చమురు కంపెనీల ఒత్తిళ్లకు తలొగ్గి మరో 10 రూపాయలు పెట్రోల్, డీజిల్ పై పెంచడానికి మోడీ ప్రభుత్వం సాహసించడం దుర్మార్గమని అన్నారు. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, సిఎన్జి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కె చంగల్ రావు, బిసి డబ్ల్యు వ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు డి నవ కోటి,ఎం అనిల్,నాయకులు రత్నయ్య లు పాల్గొన్నారు.

ఇట్లు
సి పి ఐ (ఎం ఎల్ న్యూ డెమోక్రసీ) జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య
సెల్ నంబర్ - 94903 31060

## ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ ఐ బి డి కేసుల నివారించేందుకు అవగాహన సదస్సు



**విజ్ఞాన దినపత్రిక :** ప్రతి సంవత్సరం మే 19న నిర్వహించే ప్రపంచ ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ ఐ బి డి దినోత్సవం సందర్భంగా, మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణులు ఐ బి డి వ్యాధులపై ముందస్తు నిర్ధారణ, ప్రజల్లో అవగాహన, మరియు సమయానుకూలంగా నిపుణుల వైద్యం అందుబాటులో ఉండాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. ఈ ఏడాది గ్లోబల్ థీమ్ ఐ బి డి హాస్ నో బోర్డర్స్ యాక్సెస్ టు ఐ బి డి కేర్ "ద్వారా భౌగోళిక, ఆర్థిక పరిమితులు లేకుండా ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాల్సిన అవసరాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తు చేస్తున్నారు.ఈ సందర్భంగా డా. క్రొత్త పల్లి సాయి కృష్ణ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్ వారుమాట్లాడుతూ,నెల్లూరు , ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్‌లో ముఖ్యంగా అల్సరేటివ్ కొలైటిస్ మరియు క్రోన్స్ డిసీజ్ కేసులు భారతదేశంలో, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు మరియు 20 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో వేగంగా పెరుగుతున్నాయని వారు తెలిపారు. గతంలో భారత్‌లో అరుదుగా కనిపించిన ఈ వ్యాధులు, ప్రస్తుతం మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం, ఒత్తిడి, పర్యావరణ కాలుష్యం, అధిక యాంటీబయోటిక్ వినియోగం మరియు గట్ మైక్రోబయోమ్ మార్పుల కారణంగా అధికమవుతున్నాయని ఆయన తెలియజేశారు.నిపుణుల వివరాల ప్రకారం, ఆసియా దేశాల్లో వేగంగా పెరుగుతున్న ఐ బి డి భారాన్ని ఎదుర్కొంటున్న దేశాల్లో భారత్ ఒకటిగా నిలుస్తోంది అని వారన్నారు. ప్రస్తుతం దేశంలో సుమారు 14 నుండి 16 లక్షల మంది వరకు ఏదో ఒక రకమైన ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్‌తో బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి అని వారన్నారు. భారత్‌లో క్రోన్స్ డిసీజ్ కంటే అల్సరేటివ్ కొలైటిస్ ఎక్కువగా కనిపిస్తోందని, మహిళలతో పోలిస్తే పురుషుల్లో స్వల్పంగా అధికంగా ఉన్నప్పటికీ ఈ వ్యాధి రెండు లింగాల వారినీ దాదాపు సమానంగా ప్రభావితం చేస్తోందని వారు తెలిపారు. ముఖ్యంగా టీనేజర్లు, కాలేజ్ విద్యార్థులు మరియు యువ ఉద్యోగుల్లో కూడా కేసులు పెరుగుతుండటం తో ఆందోళనకలిగిస్తోందన్నారు. భారతదేశంలో ఐ బి డి నిర్ధారణ ఆలస్యమవడం ప్రధాన సమస్యగా మారిందన్నారు. చాలామంది రోగులు దీర్ఘకాలిక విరేచనాలు, కడుపునొప్పి, మలంలో రక్తం, బరువు తగ్గడం, అలసట, రక్తహీనత వంటి లక్షణాలను సాధారణ గ్యాస్ సమస్యలు, ఆహారవిషబాధ, పైల్స్ లేదా ఇర్రిటబుల్ బవెల్ సింద్రోమ్‌గా భావించి నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. తరచుగా విరేచనాలు, కడుపు నొప్పి, మల విసర్జనపై అత్యవసరత వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని వారు హెచ్చరించారు హెచ్చరించారు.సకాలంలో చికిత్స తీసుకోకపోతే ఈ వ్యాధి రోగుల జీవన నాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తుందని, అంతర్గత రక్తస్రావం, పేగు ఆవర్తనం, పోషకాహార లోపం, ఫిస్టులాలు, తీవ్రమైన డీహైడ్రేషన్, మరియు కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదం పెరిగే అవకాశముందని వారు తెలిపారు. ఐ బి డి నియంత్రణలో జీవనశైలి కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు వివరించారు. పరిశుభ్రత పాటించడం, సమతుల ఆహారం తీసుకోవడం, ప్రాసెస్డ్ ఫుడ్ తగ్గించడం, ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండడం, ఒత్తిడిని నియంత్రించడం, తగినంత నిద్ర మరియు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ నిపుణులు ప్రజలకు పునరావృతమయ్యే జీర్ణ సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, ప్రారంభ దశలోనే గ్యాస్ట్రోఎంటరాలజిస్టులను సంప్రదించి సరైన చికిత్స తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



**రాంబిల్లి మండలం విజ్ఞాన పత్రిక రిపోర్టర్ కోటిని బాబురావు :** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో ఈనెలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే శ్రీ లోవతల్లి అమ్మవారి పండుగ సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను దిమిలి కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ పొట్నూర్ శివశంకర్ రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభించితిరి గ్రామం మాజీ సర్పంచ్ నీరుకొండ శారద వెంకట సూర్యనారాయణ బంతి ఎగరవేసే తిరి ఈ కార్యక్రమంలో ద్వారపురెడ్డి నానాజీ ద్వారపురెడ్డి గోవిందరావు సేనాపతి సూరిబాబు నీరుకొండ గోవిందరావు ఆముదాల పైడికొండ టోర్నమెంట్ నిర్వాహకులు డి శివాజీ ఎన్ గణేష్ వరుణ్ కిట్టు శంకర్ పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నిజాం చిన్న అబ్బయ్య అనారోగ్యంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న



దగదర్తి మండలం, చెన్నూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నిజాం చిన్న అబ్బయ్య అనారోగ్యంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఈరోజు సాయంత్రం దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాలేపాటి నరేష్ మరియు మాలేపాటి లోకేష్ వారి నివాసానికి వెళ్లి అతన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మీ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా మేము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

## ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన...

ప్రకాశం జిల్లా కు చెందిన వివిధ పార్టీల నాయకులు...

షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు...




**ఒంగోలు మే విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో ::** ఉమ్మడి ప్రకాశం జిల్లా కు చెందిన వివిధ పార్టీల నాయకులు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారధ్యంలో విజయవాడలోని ఏ వన్ కన్వెన్షన్ హాల్లో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సారధ్యంలో జరిగిన పార్టీ నూతన చేరికల సభలో జిల్లాలోని మార్కాపురం, అద్దంకి ,కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాలు చెందిన గత ఎన్నికలలో వివిధ పార్టీల తరఫున పోటీ చేసిన అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నాయకులు వైసిపి, టిడిపికి చెందిన కార్యకర్తలు నేడు పెద్ద ఎత్తున షర్మిలమ్మ సమక్షంలో పార్టీలో చేరారు.మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పొదిలి నగర పంచాయతీకి చెందిన మాజీ వైసిపి నాయకులు ముక్కర సామ్యూల్ శేఖర్, అలాగే కందుకూర్ నియోజకవర్గం కందుకూరు పట్టణానికి చెందిన గత ఎన్నికల్లో పిరమిడ్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి చేకూరి కృష్ణారావు, గత ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన మురళి యాదవ్, అలాగే అద్దంకి నియోజకవర్గానికి చెందిన గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన మందపాటి శ్రీనివాసరావు తదితర పార్టీల నాయకుల సారధ్యంలో దాదాపు 30 మందికి పైగా కార్యకర్తలకు షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు సి డబ్ల్యు సి సభ్యులు పల్లంరాజు, మాజీ కేంద్రమంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్వలి, ఏఐసీసీ కార్యదర్శి శ్రీ గణేష్ యాదవ్ పాలక్ వర్మ అలాగే ప్రకాశం జిల్లాకు చెందిన కేకేసి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సంతనూతలపాడు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పసుమర్తి సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య, ప్రకాశం జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ వలి, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు చందు నాయక్, ప్రకాశం జిల్లా చీూఖ× అధ్యక్షులు షేక్ ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు

## ఉదయగిరి నియోజకవర్గంలో బీసీలకు ప్రథమ స్థానం కాకర్ల సురేష్ కే సాధ్యం



**విజ్ఞాన్ ప్రతినిధి దుత్తలూరు :** ఉదయగిరి నియోజకవర్గంలో ఉండేటటువంటి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులతో కార్యకర్తలతో ప్రజలతో మమేకమై నేను ఎమ్మెల్యే ని అనే గర్వము లేకుండా ప్రేమానురాగాలతో ఆపద్బాంధవుడిగా తోడునీడగా నిలిచే నాయకుడు మన శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఒకడే అని జిల్లా విభిన్న ప్రతిభవంతుల ప్రధాన కార్యదర్శి, బత్తుల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మంచి మనసున్న మన ఎమ్మెల్యే పై ఒక సోదరుడు మాట్లాడిన మాటలు చాలా బాధాకరం నేను ఒక బీసీ బిడ్డగా బీసీ నాయకుడిగా చాలా బాధపడుతూ తీవ్రంగా ఖండిస్తున్నాను, సోదరుడా నువ్వు ఉదయగిరి నియోజకవర్గంలో నేనే గొప్ప అనుకుంటున్నావేమో జాగ్రత్త తెలుగుదేశం పార్టీకి భంగం కలిగించే మాటలు మాట్లాడితే సహించేది లేదు, నేను ఉదయగిరి నియోజకవర్గం వడ్డెర సాధికార సమితి కన్వీనర్ గా మూడుసార్లు పనిచేసే ఫలితం మొన్న వింజమూరులో జరిగిన సీఎం క్యాడర్ మీటింగులో స్వయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు స్వయంగా ఈ నియోజకవర్గంలో వడ్డెర కులం పార్టీకి చాలా బలంగా ఉంది అని చెప్పినారు. ఆదిశగా పార్టీలో పని చేయాలి పార్టీ బలోపేతానికి మన వంతు కృషి మనం చేయాలి అంతేగాని ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడకూడదు. బ్లాక్ మెయిల్ చేస్తే పదవులు రావు తమ్ముడు పార్టీలో వివిధ శాఖల నాయకులతో మమేకమై క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి మన వంతు కృషిని మనం పార్టీ కోసం పడే కష్టాన్ని నిరూపించు కోవాలి గాని ఈ విధంగా ఆవేశపడడం మంచిది కాదు తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణ అలాంటి పార్టీలో ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని బత్తల శ్రీనివాసులు నెల్లూరు పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి, వడ్డెర సాధికార సమితి ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ హెచ్చరించారు.

## దళిత ద్రోహి వైసిపి అధినేత జగన్ రెడ్డి

**దళిత బాంధవుడు టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్.**




**విజ్ఞాన్ పత్రిక దుత్తలూరు ప్రతినిధి :** వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో దళితులపై జరిగిన అన్యాయాలు, దౌర్జన్యాలు రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరని, దళితుల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం చివరికి దళిత ద్రోహిగా నిలిచిందని, అదే సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళిత బాంధవుడిగా రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, 2019 నుంచి 2024 వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు, అవమానాలు, అన్యాయాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల రక్షణ కోసం తీసుకొచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సరైన విధంగా అమలు చేయకుండా, రాజకీయ ప్రత్యర్థులపై ఆయుధంగా ఉపయోగించి ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందని ఆరోపించారు.ఎస్సీలకు హక్కుగా అందాల్సిన 27 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసి, పేద దళిత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య దూరమయ్యే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన దిశగా దళితులను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం వారిని మరింత వెనుకబడేలా చేసిందని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలో దళిత యువకుడు ఉదయగిరి నారాయణ లాకప్ డెత్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించినప్పటికీ, అప్పటి ప్రభుత్వం బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో విఫలమైందని అన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ సైతం ఈ ఘటనపై స్పందించి నెల్లూరు జిల్లాలో పర్యటించాల్సిన పరిస్థితి వచ్చిందని గుర్తుచేశారు. కావలి నియోజకవర్గంలో దుగ్గిరాల కరుణాకర్ అనే దళిత యువకుడు వ్యాపార వివాదాల నేపథ్యంలో తీవ్ర మానసిక, శారీరక వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న ఘటనను ప్రస్తావిస్తూ,ఆ కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీనే అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ స్వయంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. పులివెందుల నియోజక వర్గంలో నాగమ్మ అనే దళిత మహిళపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనలో కూడా అప్పటి ప్రభుత్వం స్పందించిన తీరు బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి పరామర్శకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులపైనే కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఈ ఘటనలను ప్రస్తావిస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వలేదనే కారణంతో దళితులపై దాడులు జరిగిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. ఈ సంఘటనలన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని, దళితులు మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని అన్నారు.2024లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రానికి భారీ పరిశ్రమలు తీసుకురావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఐటీ మరియు విద్యా రంగాల్లో సంస్కరణలు తీసుకురావడంలో మంత్రి శ్రీ నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. యువతలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తూ దళితులకు భద్రత కల్పించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సమన్వయంతో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2029 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కూడా దళితులు ఎన్డీఏ కూటమికి ఘన మద్దతు తెలుపుతారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తగ్గిస్తూ, సామాజిక న్యాయం మరియు అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కాపురం ప్రమాద ఘటన మృతుల, క్షతగాత్రుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి


**మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున చెక్కుల అందజేత**



**విజ్ఞాన్ పత్రిక దుత్తలూరు ప్రతినిధి :** కొన్ని రోజుల క్రితం మార్కాపురం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఉదయగిరి నియోజకవర్గ ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ బుధవారం ఆయా గ్రామాలకు స్వయంగా వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను, క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రభుత్వం తరపున మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించి, 11 మంది క్షతగాత్రులకు మరియు 4 మృతుల కుటుంబ సభ్యులకు మొత్తం 42 లక్షల రూపాయల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయా గ్రామాలకు స్వయంగా వెళ్లి బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే గారు స్వయంగా చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రమాద బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రమాదంలో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ ప్రమాదంలో గాయపడిన 11 మందికి రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. క్షతగాత్రుల వివరాలు: కంచుపాటి అయ్యన్న యర్రబోట్లపల్లి, కొండాపురం మండలం డబ్బుగుంట కిరణ్ కుమార్ దాసరిపల్లి, ఉదయగిరి మండలం తుపాకుల రత్నమ్మ వెంకటంపేట, దుత్తలూరు మండలం చంబేటి మనోజ్ కుమార్, చంబేటి మేఘన, చంబేటి సుజాత మోటు చింతలపాలెం, వింజమూరు మండలం కోసినపోగు జయప్రకాష్ అయ్యవారిపల్లి, ఉదయగిరి మండలం కె. చందన, కె. చందు, డి. సురేంద్ర, సి.హెచ్. ఆమోష్ నల్లగొండ్ల గ్రామం, వింజమూరు మండలం అలాగే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఆత్మకూరి చిన్నయ్య -- బొమ్మరాజు చెరువు, కలిగిరి మండలం ముత్తంగి వెంకటేశ్వర్లు -- దాసరిపల్లి, ఉదయగిరి మండలం నరసింగు ప్రభావతి -- తూర్పు యర్రబెల్లి, కొండాపురం మ ఒడలం గుండ్లపల్లి వెంకటేశ్వర్లు -- నాయుడుపల్లి, దుత్తలూరు మండలం ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల

గోనుపల్లి గ్రామంలో పల్లె వీక్షణ



నెల్లూరు, మే 20 : ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వినూత్నంగా చేపట్టిన "పల్లె వీక్షణ" కార్యక్రమం నేడు (గురువారం) రాపూరు మండలం గోనుపల్లి గ్రామంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోనుపల్లి గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలిస్తారు. స్వచ్ఛ పల్లె కేంద్రం (రాభోజ షెడ్) సందర్శన, అంగన్‌వాడీ కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవ కేంద్రం సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరాతీస్తారు. చెత్త సేకరణపై గృహాల వద్ద ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారు. జల్జీవన్ మిషన్ ఓహెచ్ఆర్ ట్యాంక్ ను పరిశీలిస్తారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.

## మత్స్యకార మహిళలను చంద్రబాబునాయుడు మీటింగ్‌కి రానివ్వకుండా ముందుగా అరెస్టు చేయించడం ఎమ్మెల్యేకి తగదు

భూ పోరాట కమిటి కన్వీనర్ ..వాయిలపోలేమ్మ,




నెల్లూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ : మత్స్యకార మహిళలను చంద్రబాబునాయుడు మీటింగ్‌కి రానివ్వకుండా ముందుగా అరెస్టు చేయించడం ఎమ్మెల్యేకి తగదు అని భూ పోరాట కమిటి కన్వీనర్ ..వాయిల పోలమ్మ తెలిపారు.కావలి పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 19వ తేదీన తుమ్మలపెంట సెంటర్‌లో జరగిన చంద్రబాబునాయుడు మీటింగ్‌కు చెన్నాయపాలెం, పెద్దపట్టపుపాలెం నుండి మహిళలు భూసమస్య మీద చంద్రబాబునాయుడును కలవాలని 200మంది ప్రయత్నిం చేసామని కాని ఎమ్మెల్యే అడ్డుకొన్నారని తెలిపారు. 18వ తేదీన కావ్యా కృష్ణారెడ్డి పెద్దపట్టపుపాలెంకు వచ్చి మీ భూ సమస్యలు చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కారిస్తానని చెప్పి మీటింగ్‌కు 18వ తేదీ రాత్రి మమ్మల్ని అరెస్టు చేసి రాత్రి అంతా కావలి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పెట్టడం ఎంత వరకు న్యాయం అన్నారు. కావ్యా కృష్ణారెడ్డి 5 గ్రామాల మహిళలను అవమానం చేసారని తెలిపారు. చంద్రబాబునాయుడు మీటింగ్‌కు పోనివ్వకుండా నిర్బంధించి సాయంత్రం దాకా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పెట్టడం భూకబ్జాదారులకు వైసిపి పార్టీకి అండగా నిలుస్తున్నారని అన్నారు. ఇది ఎంత వరకు న్యాయం అన్నారు. అమరావతికి అయినా వెళ్ళి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్ళుతామని వాయిలపోలేమ్మ, భూ పోరాట కమిటి కన్వీనర్ తెలిపారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ న్యాయబద్ధంగా భూమి కోసం మహిళలు పోరాడుతుంటే భూకబ్జాదారులకు అండగా నిలబడటం దారుణమన్నారు. ప్రతిమహిళ జరిగిన అన్యాయానికి ప్రతిఘటించాలని తెలిపారు. ఈ పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు. 30మంది మహిళలతో పాటు, పొదుపు గ్రూపులీడర్లు ప్రళయ కావేరి మంగమ్మ, వాయిల సుశీలమ్మ, పాల్గొన్నారు.

Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,